

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 12 జూన్ 2025 పేజీలు : 04


# నేడే "తల్లికి వందనం" పథకం అమలు



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో మాట్లాడుతున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

**67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు**
**ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో చర్చించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల మేరకు రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని గురువారం అమలు చేయనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చర్చించారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలోని 67,27,164 విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలోకి 15 వేల రూపాయల చొప్పున 8,745 కోట్ల రూపాయలు జమ కానుంది.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**- పిల్లలందరికీ తల్లికి వందనం సిసి రోడ్డు భూమి పూజలో మంత్రి సవిత**



భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత

**పరిగి జూన్ 11 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వ హయాంలో పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలోని హైవే నుండి యు బసవనపల్లికి రెండు కోట్ల పది లక్షల రూపాయలతో పూర్తిచేసిన సిసి రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం మడకశిర హైవే నుండి తిరుమల దేవరపల్లి గ్రామం వరకు ఒక కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న తారు రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఒక్కొక్కటి పూర్తిగా అమలు చేస్తామని సూపర్ సిక్స్ హామీలో మరో హామీని నెరవేర్చుతున్నామని ఇంట్లో ఎందరు పిల్లలున్న ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని తెలిపారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాలు అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు జగన్ మాదిరిగా హామీలు ఇచ్చి పారిపోయే నైజం చంద్రబాబుది కాదని మాట మీద నిలబడే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబుది అని అన్నారు హామీలను నెరవేర్చి తీరుతామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి చేయలేని అభివృద్ధి 12 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులతో పాటు కొత్త పింఛన్లు కూడా ఇస్తామని రేపు రాష్ట్రవ్యాప్తంగా 72 వేల వితంతు పెన్షన్లు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో వైసిపి నాయకులు దాచుకోవడం దోచుకోవడమే సరిపోయిందని అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్ 4,000 రూపాయలు లబ్ధిదారులకు అందుతోందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు పెడుతోందని తెలిపారు. త్వరలో మెగా డీఎస్సీ కూడా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి, తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్,రహదారులు, వైద్యరంగాలపై అధికారులతో మంత్రి సమీక్ష





అదికారులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, జూన్ 11(ప్రభాతవార్త)**

ధర్మవరం నియోజకవర్గంలో మౌళిక సదు పాయాల అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల అందుబాటుకు అధిక ప్రాధాన్యత మిసు న్నామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో విద్యుత్శాఖ, పంచాయతీరాజ్, రోడ్లుభవనాల శాఖవైద్యఆరోగ్యశాఖల అదికారులతో మంత్రి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ మౌళిక వసతులపై సమీక్ష, ఖరీఫ్సాగు కాలం ప్రారంభమైన నేపథ్యంలో, వ్యవసాయరంగానికి నిరంతరం విద్యుత్ సరఫరా అత్యవసరమని మంత్రి స్పష్టం చేశారు. సబ్ స్టేషన్ల నిర్మాణాలు, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్తస్తంబాల అవసరాలు పంపిణీలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న కొత్త ఉపకేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, చేనేత కార్మికులు, వస్త్ర పరిశ్రమలు, ప్రజల తాగునీటి పంపిణీ వంటి కీలక అవసరాలకు నిరాటంకవిద్యుత్ అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజీ యోజన అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఈ పథకం వల్ల విద్యుత్ బిల్లులపై భారం తగ్గుతుందని స్వయంగా ఉత్పత్తిచేసిన మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశం కూడా ఉందని వివరించారు. అదేవిధంగా ఇప్పటికే మంజూరైన నిదులతో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రజలకు మెరుగైన వేగవంతమైనవైద్యసేవలు అందించాల్సిన అవసరాన్నిహైలైట్ చేస్తూ 30అంశాల కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని, వైద్యసిబ్బంది సమయ పాలన పాటించాలని, అత్యవసర పరిస్థితులోల్య తక్షణమే సేవలందిం చాలన్నారు.ఈ సమావేశంలో విద్యుత్శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, పంచాయ తీ రాజ్, గ్రామీణ రోడ్ల శాఖ జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఓ బాధ్యత పట్టుదలతో నిర్వర్తిస్తాం

**- రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి చూపిస్తా - యేడాది పాలనపై శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు నివేదన**

**రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త**



విలేకరులతో మాట్లాడుతున్న కాలవ

"భారీ మెజార్టీతో కొండంత బలానిచ్చారు. ప్రజల ఆశీస్సులతో రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చాలన్నది నా సంకల్పం. అవరోధాలను దాటుకొంటూ తొలి ఏడాది అభివృద్ధి పట్టాలెక్కించాము. నాలుగేళ్లలో కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకొంటామని రాయదుర్గం ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. తన తొలి యేడాది పాలనపై రాయదుర్గంలోని స్వగృహంలో ఎమ్మెల్యే బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. వైకాపా పాలనలో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి ప్రారంభించామని వివరించారు. పాత పనులను త్వరగా పూర్తి చేయించుకోవడం, కొత్త పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. గత టిడిపి పాలనలో రూ.24 కోట్లతో చేపట్టిన గొనబావి బాలికల రెసిడెన్షియల్ పాఠశాల భవనం ముఖ్యమంత్రి ఆమోదంతో పూర్తి చేస్తున్నామన్నారు. రైతన్నలకు యే ఇబ్బంది వచ్చినా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గత ఖరీఫ్, రబీలో పండించిన పంట ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్ లో ధర భారీగా పడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను యేర్పాటు చేయించి కనీస మద్దతు ధరపై ధాన్యం, కంది, జొన్న కొనుగోలు చేసిందన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి వెంటనే నష్టంపై అంచనాలు రూపొందింపచేసి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. రూ.35కోట్లతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. 30శాతం పనులు చేసినా వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జీడిపల్లి బిటిపి పథకాన్ని పునః ప్రారంభిస్తున్నామని. భైరవానితిప్ప ప్రాజెక్టు కు క్రిష్ణ జలాలు తీసుకురావాలన్నది తన లక్ష్యమని వివరించారు. రాయదుర్గం రూరల్ మండలం పరిధిలో పదివేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం తో ఆవులదట్ల బ్రాంచ్ కాలువ నిర్మాణం ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందన్నారు. మాల్యం బ్రాంచ్ కాలువ ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వటానికి కాలువ పనులు ఇదివరకే ప్రారంభించామన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించటం జరుగుతోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 67చెరువులకు నీరందించటానికి మరో డిపిఆర్ రూపొందిస్తున్నామన్నారు. నేమకల్లు ఉంతకల్లు మధ్య రిజర్వాయర్ నిర్మాణానికి పనులు ప్రారంభించటానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. సాంకేతిక సమస్యతో ఆగిన కలేకుర్తి బ్రిడ్జి నిర్మాణం త్వరలో మళ్ళీ ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించటానికి జల్ జీవన్ పథకం కింద త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అద్వానంగా మారిన రహదారుల నిర్మాణానికి రూ.19.31 కోట్లతో తారు రోడ్లు మంజూరు చేశామన్నారు. పల్లె పండుగా పేరుతో రూ.16కోట్లతో పాటు ప్రజా అవసరాల కోసం గ్రామాల్లో సీ సీ రహదారులకు రూ.25కోట్లతో పనులు చేపట్టామన్నారు. రాయదుర్గం పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రిని రూ.50కోట్లు మంజూరుకు విన్నవించామన్నారు. తొలి విడతలో రూ.3కోట్లు మంజూరు చేశారని దశల వారీగా పట్టణాన్ని ఓ అందమైన సుందర పట్టణంగా మార్చుతామన్నారు. పట్టణంలో ఆగిపోయిన రైల్వే బ్రిడ్జి ల పూర్తికి అవసరమైన రూ.125కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించడం కష్టంగా ఉన్నందున కేంద్రం నుండే పనులు చేయించేలా ప్రయత్నం చేశామన్నారు. డిజైన్ లో అవసరమైన మార్పులుచేసి పూర్తి చేయటానికి కేంద్రం అంగీకరించిందిన్నారు. ఈ పనులు కూడా త్వరలో పునః ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ విధంగా అనేక ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాదించుకొంటూ పోతున్నామని వివరించారు. రాబోయే నాలుగేళ్లలో అనేక పనులు చేయాల్సి ఉందని వాటి కోసం నిత్యం ప్రయత్నాలు చేస్తూ ఉంటామన్నారు. కేవలం ఓ సారి గుర్తుచేసి వదిలేస్తే పనులు జరగవని పలుమార్లు అసంబంధిత మంత్రులు అధికారులతో కలసి చేర్చించాల్సి ఉంటుందని వివరించారు. వైకాపా నేతల పైశాచిక ఆనందం...అమరావతి ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని కాలవ గుర్తు చేశారు. వైకాపా పాలనలో అరాచకాలను, అకృత్యాలను ఎదిరించి ఐదేళ్ల పట్టుదలగా పోరాడి రాజధానిని కాపాడుకొన్నారని మెచ్చుకొన్నారు. అలాంటి వీరమాతలను ఉద్దేశించి సభ్య సమాజంలో చెప్పుకోలేని విధంగా వారిని కించపరుస్తూ మాట్లాడటం, వారిని ఆపార్టీ నేత సమర్థించడం సిగ్గుచేటన్నారు. ఒకరు బాధ పడుతుంటే చూస్తూ ఆనందిస్తున్నారంటే వారి మానసిక పరిస్థితి సరిగలేదని అర్థమవుతోందన్నారు. ఒకరి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ మాట్లాడటం నేరపూరిత, కుట్ర పూరితమైన చర్యలుగా అభివర్ణించారు. మహిళలను నీచంగా మాట్లాడిన సాక్షి మీడియా జర్నలిస్టు, అనలిస్ట్ లపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పునః ప్రారంభంతో ప్రభుత్వ పాఠశాలలు , వసతి గృహాల్లో చదువుకుంటున్న పేద పిల్లలకు సన్న బియ్యం సరఫరా చేసి నాణ్యమైన భోజనం అందిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం లో పిల్లలకోసం సన్న బియ్యం సరఫరా చేయటం పట్ల కాలవ హర్షం వ్యక్తం చేశారు.


**అభివృద్ధి వైపుకు అడుగులేస్తున్నాం..**
**నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం**
**డిఇఓతో ఎలా మాట్లాడాలో నేర్చుకో..?**
**13న అనంతపురం నగరంలో మెగా జాబ్‌మేళా**
4 >>


# యోగా జీవిత విధానం కావాలి...!

**- మోది ఆలోచనలకు ప్రతిబింబంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ యోగాంధ్ర ప్రాజెక్టు**





ధర్మవరంలో యోగాంధ్రకార్యక్రమంలో యోగాసనాలు వేస్తున్న మంత్రిసత్యకుమార్, కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ వి.రత్న

**ధర్మవరం, జూన్ 11(ప్రభాతవార్త)**

యోగా ఆవశ్యకతను చాటిచెప్పేందుకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుండి స్పందన లబిస్తోందని, ప్రతి ఒక్కరు యోగాను జీవిత విదానంగా అలవరచుకుని ఆరోగ్యాలను కా పాడుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో బుధవారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని మం త్రిసత్యకుమార్యాదవ్ ప్రారంబించారు. ముందుగా మంత్రి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంబించి అనంతరం ఆయన మాట్లాడుతూ..... యోగాంధ్ర మహోత్సవాలలో బాగంగాజిల్లా ప్రభుత్వ యంత్రాంగం జిల్లాలోని అనేక ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఈనెల 21నాఇకి కనీసం 2కోట్ల మందికి యోగాసనాలను నేర్పించేందుకు ప్రతి గ్రామం, పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటికే 2కోట్ల 25 లక్షల మంది దాకా రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. సమాజం లోని ప్రతి ఒక్కరికి యోగాసనాలను చేరువగా చేసేందుకు దేశ ప్రదానని నరేం ద్రమోదీ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్కల్యాణ్ కృషిచేస్తున్నారన్నారు.యోగాపై అవగాహన పెంచుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ... యోగాబ్యాసంతో ఒత్తిళ్లుదూరమవుతాయన్నారు. ప్రతి ఒక్కరు రోజు కొంతసమయాన్ని యోగా కోసం కేటాయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిసొంతం చేసుకోవాలన్నారు. ప్రజలకు యోగపై అవగాహన కల్పించేవిధంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, పెయింటిం గ్. క్విజ్, రంగోలి వంటికార్యక్రమాలను కూడా జరుగుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీవి. రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీఓ మహేశ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శిచా చిలకం మధుసూదన్రెడ్డి, డీఆర్డీఏ పీడీ నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదబ్భాస్కర్, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జిల్లా అధికారులు, స్వచ్చం దసేవాసంస్థల ఉద్యోగులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యసిబ్బంది, విద్యార్తులు, పోలీసులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనులు ప్రారంభం

- ఈ ఏడాది మంచి వర్షాలు రావాలి.. పంటలు బాగా పండాలి
- ప్రతి రైతుకి అండగా ఉంటాం.. రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తాం..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- కొర్రకోడు గ్రామంలో దుక్కి దున్ని విత్తనం వేసిన జిల్లా కలెక్టర్



నాగలిపట్టి దుక్కిదున్నుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్





విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యాలు

**కూడేరు, జూన్ 11 ప్రభాతవార్త**

ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని, ఈ ఏడాది మంచి వర్షాలు రావాలని, పంటలు బాగా పండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో "ఏరువాక పౌర్ణమి" సందర్భంగా వ్యవసాయ పొలంలో విత్తనం వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుంచి జేష్ఠ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా వ్యవహరిస్తున్నారని, ఈ రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేస్తారన్నారు. సంస్కృతిలో భాగంగా పూజ చేసి మంచి వర్షాలు రావాలని.. మంచి పంటలు పండాలని వ్యవసాయానికి వాడే పరికరాలను, పశువులను శుభ్రం చేసి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ప్రతి జిల్లాలోనూ ఖరీఫ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందని, జిల్లాకు కేటాయించిన విత్తన పంపిణీ లక్ష్మిన్ని పూర్తి చేశామని, 202526వ సంవత్సరానికి సంబంధించి లక్ష్యాన్ని తయారు చేసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పలు రకాల రైతుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 శాతం వర్షం అధికంగా వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు. గత ఏడాది కూడా 40 శాతం అధికంగా వర్షం కురవడం జరిగిందని, సకాలంలో కురువకపోయినా వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి అండగా ఉంటామని, రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహంగాను రైతులకు మినీ కిట్స్ అందిస్తున్నామని, పలువురు రైతులకు రాగి, కంది మినీ కిట్స్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, కార్డు ఎన్జీవో నిర్మలారెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంపీడీవో కుళ్లాయి స్వామి, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో పోలేరయ్య, ఏవోలు బాల నాయక్, సోమశేఖర్, రాకేష్, ఆయా శాఖల అధికారులు, ఎంపిఈఓ, రైతులు పాల్గొన్నారు.

# జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

**బెలుగుప్ప, జూన్ 11 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి రిజర్వాయర్‌ను ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, పంప్ హౌస్ గురించి హంద్రీనీవా సుజల స్రవంతి అధికారులు తెలిపారు. కోనంపల్లి గ్రామంలోకి వెళ్లి పంప్ హౌస్‌ను కూడా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ డ్రిప్, స్ప్రింక్లర్లు సబ్సిడిపై ఇచ్చిన పనిముట్లను ఏ విధంగా వాడతారో ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్‌ఖాన్ ట్రైనీ కలెక్టర్లకు తెలిపారు. అందులో భాగంగా ఆత్మకూరు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి సబ్సిడి ఇచ్చిన మామిడి తోటలను సందర్శించి ఎన్ఆర్‌జిసి కింద మామిడి తోటలను పరిశీలించి ట్రైనీ కలెక్టర్లకు పిడి సలీమ్‌బాషా వివరించారు.



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ ఎస్ఇ స్వరూప్, ఈఈ శ్రీనివాసులు, తహశీల్దారు అనిల్‌కుమార్, ఏడు మంది ట్రైనీ కలెక్టర్లు, మైక్రో ఇరిగేషన్ అధికారి మల్లేషి, ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ తేజ పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 11-06-2025 PM 10:44 Page 1



## విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక



కమిటీ కొత్త ప్రతినిధులు

**హిందూపురం, జూన్ 11 ప్రభాతవార్త**

ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వేమన హాజరు కావడం జరిగింది. సమావేశంలో విద్యార్థి సమస్యలు, ప్రజా సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా నవీద్, పట్టణ ఆధ్యక్షులుగా మహేష్, కార్యదర్శిగా సల్మాన్, ఇద్దరినీ వైస్ ప్రెసిడెంట్ గా, మరో ఇద్దరిని సహాయ కార్యదర్శులుగా మొత్తం 25 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

## శ్రీరామ్ పౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నవితరణ

**రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త**

సమాజసేవే లక్ష్యంగా శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ వాస్తవ్యులు దిలీప్ మృదుల కుమార్తె అవిన్య రాగిని జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో రాయదుర్గం శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ సందర్భం ఏదైనా కానీ వృద్ధాశ్రమం వృద్ధులతో సంతోషంగా గడపాలని రాయదుర్గం పట్టణానికి చెందిన గురుమాల్ శ్రీనివాసులు గారి కుటుంబ సభ్యులు మా సంస్థ సభ్యులను సంప్రదించి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలోరాయదుర్గం అనూష, గుమ్మగట్ట స్టోర్ డీలర్ వేపులపర్తి చెన్నమళ్ళప్ప , రఘు తదితరులు పాల్గొన్నారు

## మలేరియా ప్రమాదకరమైన నియంత్రణ సాధ్యం

**రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మలేరియా ప్రాణాంతకమైన వ్యాధి అయినా, సరైన అవగాహన నివారణ చర్యలతో పూర్తిగా నియంత్రించ వచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు బుధవారం రాయదుర్గం అర్బన్ పరిధిలోని 7, 9, 10 సచివాలయంలలో మలేరియా వ్యతిరేక మహోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ దోమల నివారణ చర్యలు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా మలేరియా అధికారి మాట్లాడుతూ జూన్-సెప్టెంబర్ మలేరియా ఎక్కువగా వ్యాపించే కాలమని ఈ సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలనీ, బకెట్లు, పాత టైర్లు, టింబర్లు, ట్యాంకులు వంటి వాటికి మూత పెట్టాలన్నారు. వారానికి ఒకసారి నీటి నిల్వలను శుభ్రపరచాలని, ఇంటి లోపల, బయట ఎటువంటి నీటి నిల్వ లేకుండా జాగ్రత్తపడాలన్నారు. 104 నీ వరకూ జ్వరం, చలి, తల నొప్పి, శరీరనొప్పులు, వాంతులు, బలహీనత, రక్తహీనత మొదలగు లక్షణాలు మలేరియా లో ఉంటాయని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకుని తగిన మందులు వాడాలనీ, సముచిత చికిత్స మలేరియాను పూర్తిగా నయం చేయగలదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎర్రిస్వామి, సూర్య నారాయణ హెల్త్ సెక్రటరీలు సరోజమ్మ, ప్రమీల ,విజయ లక్ష్మీ, సుజాత, మరియు ఆశా కార్యకర్తలు శ్రీ లత పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కాలువ

**కనేకల్లు, జూన్ 11 ప్రభాతవార్త**



ఏలూరి మరియప్పను పరామర్శిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏలూరి మరియప్ప గుండె శాస్త్ర చికిత్స చేయించుకుని కనేకల్ తమ నివాసానికి విచ్చేశారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాయదుర్గ నియోజవర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు బుధవారం వేలూరు మరియప్ప స్వగృహానికి విచ్చేసి పలకరించి ఆరోగ్య సమాచారాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహాలు మేరకు జాగ్రత్త పాటించాలని త్వరలోనే కోల్కొని యధావిధిగా పార్టీకి సేవలు అందించాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు చాంద్ భాషా మాజీ ఎంపీపీ కవిట్టు మాబు మిల్ చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసిన ఎంఇఒ

**గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త**



కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ తనిఖీ చేశారు. వెబ్ టెక్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో కార్పోరల్ సోషల్ రెస్పాన్స్ బులిటీ ఫండ్స్ (సిఎస్ఆర్) దాదాపు 25 లక్షల అంచనా వ్యయంతో విద్యార్థినిలకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఇప్పటిదాకా 35 కంప్యూటర్లు వచ్చాయని మిగిలిన 15 కంప్యూటర్లు త్వరలో రానున్నాయని ఎంఇఒ రవినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు భవిష్యత్తు దృష్ట్యా కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేందుకై ఈ ప్రాజెక్టు ఉపయుక్తంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్అండ్‌బి స్థలాన్ని గ్రామ పంచాయతీకి అప్పగించాలని వినతి

**గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త**

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలో కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తున్న సర్వే నెంబర్ 249లో వున్న ఆర్అండ్‌బి స్థలాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయించాలని మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఇసాక్ కోరారు. గుత్తి - తాడిపత్రి నడుమ నాలుగు లైన్ల రహదారి విస్తరణ నేపథ్యంలో ఎల్ఎఫ్ రోడ్డు మిగిలిపోయిందన్నారు.. ఈ మేరకు ఆ స్థలాన్ని గ్రామపంచాయతీ ఆర్థిక అభివృద్ధికై కేటాయించాలని కోరుతూ ఆయనతోపాటు గ్రామస్తులు తాహసిల్దార్ ఓబులేసు కు వినతి పత్రం సమర్పించారు.

## వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జి.జయచంద్ర

**చిలమత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త**



వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి.జయచంద్ర

వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్య దర్శిగా చిలమత్తూరుకు చెందిన జి.జయచంద్రను రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకుని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జి.జయచంద్ర మాట్లాడుతూ వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆదేశాలను పాటిస్తూ సంఘలం బలోపేతానికి కృషి చేస్తానని, వాల్మీకుల ఎస్టి పునరుద్దరణ, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. తన ఎంపికకు సహకరించిన వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## గోకులం షెడ్డు ప్రారంభం

**లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త**



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న మండల కన్వీనర్ అభిలాష్

మండలంలోని పులమతిలో గోకులం షెడ్డును, నీటి తొట్టెను టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, సీనియర్ టిడిపి నాయకులు మారుతిప్రసాద్, అశ్వర్థలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కత్తిరించి వాటిని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వ పాలనలో రైతులకు పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పలువురు పాడి రైతులకు గోకులం షెడ్ల పేరుతో షెడ్లను మంజూరు చేశారన్నారు. అదేవిధంగా పశుపక్షాదులకు నీటి కోసం నీటి తొట్టెల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అశ్వత్థనారాయణ, కొటిపన్న, నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా నేలకోటప్పకు పదోన్నతి



నేలకోటప్పను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

**చిలమత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త**

చిలమత్తూరు రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నేలకోటప్పకు ఆర్ఐగా పదోన్నతి లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా పదోన్నతి జాబితాలో నేలకోటప్ప రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా ఎంపికయ్యారు. ఆయన విఆర్ఓగా చిలమత్తూరులో ఏడేళ్ల పనిచేశారు. పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా మడకశిరకు వెళ్లారు. 3 నెలల క్రితం బదిలీపై మళ్లీ చిలమత్తూరుకు వచ్చారు. నేలకోటప్పకు ఆర్ఐగా పదోన్నతి లభించడం పట్ల రెవెన్యూ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ జగన్నాథ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన అధికారులు

**బెలుగుప్ప, జూన్ 11 ప్రభాతవార్త**



గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో రీ సర్వే తహశీల్దారు గురుబ్రహ్మ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నగేష్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీపై బెలుగుప్ప మండలానికి వచ్చామని, రైతులకు, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**కొత్తచెరువు జూన్11 ప్రభాతవార్త**



సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తున్న అధికారులు టిడిపి నాయకులు దృశ్యం

కొత్తచెరువు తలమర్ల మైల సముద్రం కొడప గానిపల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం ఏవో నటరాజ్ టిడిపి నాయకులు సలక్క గారి శ్రీనివాసులు కమ్మన్న సర్పంచ్ రవికుమార్ కలసి రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తన కాయలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు వేరుశనగ ఇతర కాయలు కావలసినవారు తమ పరిధిలోని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు 40 సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలు పొందవచ్చు అన్నారు 30 కేజీల బస్తా 1674 రూపాయలు 60 కేజీలు బస్తా3348 రూపాయలు మూడు బస్తాలు 5022 రూపాయలు చెల్లించి వేరుశనగ విత్తల కాయలు పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు కాంట్రాక్టు లక్ష్మీనారాయణ బండ్లపల్లి రాజు రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై దాడి

**బొమ్మనహాళ్ జూన్ 11 ప్రభాతవార్త.**

అనంతపురము జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డి.ఎస్.పి సార్ మరియు సిఐ రాయదుర్గం రూరల్ ఉత్తర్వులపై ఈదినం అనగా 11.06.2025వ తేదీమధ్యాహ్నం 3.00 గం,,లకు రాబడిన సమాచారము మేరకు బొమ్మనహాళ్ ఎస్సై నబిరసూల్, సిబ్బంది ధర్గహున్నూరు గ్రామ శివారులో తుమ్మ చెట్టు క్రింద పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 7130 / రూపాయలు నగదును, ఒక సెల్ ఫోన్, రెండు ద్విచక్ర వాహనాలు మరియు 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది. ఈ కేసులో తప్పిపోయిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేయవలసి వున్నది.

## నేడు మోగనున్న బడి గంటలు..!

- వేసవి సెలవుల అనంతరం నేడు పాఠశాలల పునః ప్రారంభం
- నేడు విద్యార్థులకు పంపిణీ చేయనున్న విద్యామిత్ర కిట్‌లు



సరఫరా అయిన పాఠ్యపుస్తకాలు

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త**

వేసవి సెలవుల అనంతరం నేడు పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే మండల కేంద్రాలకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేయగా మండల విద్యాశాఖ వాటిని పాఠశాలలకు చేర్చింది. విద్యార్థులకు అందిస్తున్న విద్యార్థి మిత్ర కిట్‌లో బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్, డిక్షనరీ, యూనిఫామ్, బెల్ట్, బూట్లు ఉంటుండగా కొన్ని వస్తువులు మినహా దాదాపు అన్ని వస్తువులూ సరఫరా అయినట్లు తెలుస్తోంది. మండలంలో 61 పాఠశాలలు ఉండగా ఇందులో 42 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 8,666 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. కాగా మనబడి నాడు-నేడు కార్యక్రమం క్రింద గత ప్రభుత్వం మండలంలోని వివిధ పాఠశాలల్లో రెండో విడతలో ప్రారంభించిన అభివృద్ధి పనులు ఆర్ధాంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే.

## సచివాలయ సిబ్బంది వేలాపాలా పాటించండి

**అగళి, జూన్ 11 ప్రభాతవార్త**

మండలంలోని సచివాలయ సిబ్బంది సరైన వేళలు పాటించడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ఫేషియల్ అటెండెన్స్ వేయాలి కానీ, ఉదయం 10:00-10:30 గంటలకు ఎక్కువ మంది సాయంత్రం హాజరు పట్టి వేయకుండా పోతున్నారని, వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, సచివాలయ సిబ్బంది ఉదయం, సాయంత్రం హాజరు పట్టి వేసే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అదే విధంగా ఉదయం హాజరు పట్టి వేసిన తర్వాత ఎక్కడికిపోతారో.. ఏ పనుల నిమిత్తం వెళ్తారో తెలియడం లేదని, అందుకే సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది విధులకు హాజరై సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గోకుళం షెడ్డు ప్రారంభం

**అగళి, జూన్ 11 ప్రభాతవార్త**



గోకుళం షెడ్డును ప్రారంబిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

నూతనంగా నిర్మించిన గోకుళం షెడ్డును జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి కామరాజులు ప్రారంభించారు. మూగ జీవాలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం విరివిగా గోకుళం షెడ్లను మంజూరు చేసిందని, వీటి నిర్మాణాన్ని కూడా రైతులు పూర్తి చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో వీటి నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మంజునాథ్, కన్వీనర్ కుమార స్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి జయప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎంఆర్. శివరాములు క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, పిఎ రమేష్, ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లిక, రైతులు మల్లికార్జున, మహేష్, రాజ్‌గోపాల్, శివకుమార్, టిఎ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమి సమస్యలను పరిష్కరించాలి

**వజ్రకరూరు జూన్ 11 ప్రభాతవార్త**



అధికారులకు సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజన రైతుల సమస్యలను పరిష్కరించాలని రూపా నాయక్ తండా గ్రామ ప్రజలు అధికారులను కోరారు. మండలంలోని రూపా నాయక్ తండా గ్రామంలో బుధవారం ధర్తీయ అభియాన్ జన జాగ్రుతి ఉత్కర్ష అభియాన్ పథకం కింద గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులు గ్రామస్తులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలనికోరారు. నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. సామాసాంగ్ దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివాజీ నాయక్, బంజారా సంఘం జాతీయ గౌరవాధ్యక్షులు కేశవ నాయక్ జిల్లా గిరిజన శాఖ అధికారి రామాంజనేయులు, డిఎల్‌పిఓ విజయలక్ష్మి, తహసిల్దార్ నరేష్ కుమార్, ఎంపీడీవో శివాజీ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మని భూషన్, ఏపీఓ లక్ష్మీకాంత బాయి, పంచాయతీ కార్యదర్శి వెంకటేషు, విహెచ్ఏ దాకు నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు తులసీదాస్ నాయక్, గ్రామస్తులు దేవల నాయక్, వాల్యానాయక్ సుబ్రహ్మణ్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దల సమక్షంలో ఒకటైన ప్రేమ జంట

### మూడేళ్ల స్నేహానికి పెళ్లితో ముగింపు

**సోమందేపల్లి జూన్ 11 ప్రభాతవార్త**



పెద్దల ఆశీర్వాదంతో ప్రేమ పెళ్లి చేసుకున్న జంట

మూడేళ్లుగా చిగురించిన ప్రేమ, అయిన వారు అనుకున్న తల్లిదండ్రులు ఛీ కొట్టిన, కుల పెద్దలు బంధువుల సహకారంతో ఒకటయ్యారు. వాస్తవంలోకి తొంగి చూస్తే సోమందేపల్లి మండలం పందిపర్తి గ్రామానికి చెందిన మోనిక, హరి గత 3 సంవత్సరాలుగా ప్రేమించుకొంటున్నారు. పెళ్ళికి ఇంట్లో పెద్దలు ఒప్పుకోక పోవడంతో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. వారు మైనర్లు కావడంతో పోలీసులు తల్లిదండ్రులకు సర్ది చెప్పాలని శతవిధాల ప్రయత్నించారు. అయినప్పటికీవారు వినకపోవడంతో మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, వెలిదడకల సూర్యనారాయణ, పందిపర్తి శ్రీనివాస రెడ్డి, మల్లి, శివయ్య, జనసేన నాయకులు నాగరాజు, మూర్తి వారి తల్లిదండ్రులతో పలుదపాలు చర్చించి పెద్దల సమక్షంలో ఒప్పించి బుధవారం సాయిబాబా దేవాలయం వద్ద వివాహం జరిపించారు. దీంతో ఆ పెళ్లి జంట పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాదాభివందనం చేసి ఆశీస్సులు చూరగొన్నారు.

## బసంపల్లిలో 40లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబం



సిసి రోడ్లు ప్రారంభిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మే 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బసంపల్లి గ్రామంలో 40లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను, బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీత, ప్రారంభించారు, అలాగే 35వేలతో నిర్మించిన పశువులు, గొర్రెలు, మేకల దాహార్థి తీర్చడానికి మంచినీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు, గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి.. ఏడాది కాలంలోనే ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు, రాప్తాడు నియోజకవర్గంలో కూడా గతఐదేళ్లలో చేయనిపనులను ఈఏడాదికాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు, రానున్న నాలుగేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబమని ఎమ్మెల్యే సునీత స్పష్టంచేశారు, ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిష్టప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో, టిడిపి సీనియర్ నాయకులు ఎల్‌నారాయణ చౌదరి, కుంటిమద్ది రంగయ్య, దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, బసంపల్లి బయన్న, అధికారులు, మండల నాయకులు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో

### చిన్నారి మృతి తల్లిదండ్రులకు తీవ్ర గాయాలు

**బత్తలపల్లి, జూన్ 11 ప్రభాతవార్త**



ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి తన్మయి



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భార్యాభర్తలు మణికంఠేశ్వరి, నర్సింహులు

చిన్నారితో కలిసి తల్లిదండ్రులు ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వస్తుండగా బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో చిన్నారి మృతిచెంద గా తల్లిదండ్రులకు తీవ్ర గాయాలయ్యాయి. బంధువులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి మండలం అప్పరాచెరువుకు చెందిన చాకల నరసింహులు, మణికంఠేశ్వరి దంపతులు బుధవారం తమ చిన్నారి తన్మయితో కలిసి ద్విచక్ర వాహనంలో ధర్మవరంవెళ్లి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో సుబ్బారావుపేట అప్పరాచెరువు గ్రామాల ఎదురుగా వస్తున్న గ్యాస్ బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే గాయపడ్డ వారిని బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించగా తన్మయి (1) మృతి చెందింది. తల్లిదండ్రులకు నడుము, కాళ్లు విరగడంతో తీవ్రంగా గాయపడ్డారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. విషయం తెలుసుకున్న వైఎస్సీపీ మాజీ మండలకన్వీనర్ బగ్గిరిభయపరెడ్డి, ఈడుగ కాశప్ప, లింగమయ్య తదితరులు ఆర్డిటి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

## నేటి నుండి మోగనున్న బడిగంట

**అమరాపురం జూన్ 11 ప్రభాతవార్త**

మండలంలో నేటి నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నట్లు ఎంఈఓ లు రాఘవయ్య, వెంకటరమణ నాయక్ లు తెలిపారు. ముఖ్యంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యంద్వారానే భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు వండాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీలకి సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలను కూడా అందజేస్తామని వారు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు లో మోసాలు

- పట్టించుకోని తూనికలు కొలతలు అధికారులు
- లక్షల్లో వదిలేసి చిన్న వ్యాపారులైన ఐదు పది రూపాయలు పై అధికారుల జులం

**కనేకల్లు, జూన్ 11 ప్రభాతవార్త**

మండలంలోని వరి ధాన్యం కొనుగోలులో భారీగా మోసం చేస్తున్న ధన దళారుల జోలికి వెళ్లకుండా చిన్న వ్యాపారులపై పడి దౌర్జన్యంగా మామూలు వసూలు చేస్తున్న తూనికలు కొలతల అధికారి శంకర్ పై ఆరోపణలు వస్తున్నాయి బుధవారం కనేకల్ క్రాస్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బెంగళూర్ బేకరీ నందు 600 మిల్లీలీటర్ల మిరిండా కూల్ డ్రింక్ బాటిల్ 40 ధర వుండగా 45 రూపాయలకు విక్రయించాడనీ అలాగే సన్ఫిస్ట్ బిస్కెట్ ప్యాకెట్ 35 ఎమ్మార్పీ ఉండగా మరియు ఒకటి కొంటే ఒకటి ఉచితం కానీ బేకరి వారు 50 అనగా 15 ఎక్కువ ధరకు విక్రయించాడని ఇది లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం నేరం, సదరు బేకరి యాజమాన్యం మీద అధిక ధర కేసు నమోదు చేసి, అపరాదరుసుము ఆన్లైన్ ద్వారా 25వేలు కట్టించారు. ఇటువంటి అధిక ధర అమ్మిన కఠిన మైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ గుంతకల్ ఇన్స్పెక్టర్ శంకర్ వ్యాపారులకు సూచించారు. కానీ కూల్డ్రింకు ధర కూలింగ్ పెట్టి ఐదు రూపాయలు ఎక్కువ అమ్ముతుండడంతో ఏమీ కొంపులు అంటుకుపోలేదని రాత్రి అనక పగలనకా కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద మూడు 3.5 కేజీల ఆధారంగా భాదుతున్న ది గ్రేట్ శంకర్ అధికారి ఎక్కడికి వెళ్లారు అని రైతులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే స్టోర్లలో తూకాలు తక్కువ ఇస్తున్నారని. స్టాక్ పాయింట్లు డీలర్లకు తూకాలు తక్కువ ఇస్తున్న పట్టించుకోవడం లేదు అని అధికారులు ప్రజలు చర్చించుకుంటున్నారు. మెట్రోలజీ అధికారి ప్రతిసారి తనిఖీల్లో బేకరీలు మీద బిస్కెట్లు ప్యాకెట్లు పైన కూల్ డ్రింక్ పైన తనిఖీలు నిర్వహిస్తున్నాడు కానీ లక్షల్లో ప్రజల్ని దండుకుంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు బళ్లారి నుండి టాక్స్ ఎగొట్టి జీరో పర్సెంట్ పై కిరాణా బిజినెస్ చేస్తున్న వారిపై ఎందుకు నోరు మెదపడం లేదు అనేదానిపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## హ్యూమన్ రైట్స్ కోశాధికారిగా చిరంజీవి



**గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త**

ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ గుత్తి పట్టణ కోశాధికారిగా చిరంజీవిని ఎంపిక చేశారు. ఈ మేరకు హాజీమహమ్మద్ ముజాహిద్, చైర్మన్ షోయబ్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా చిరంజీవి పేర్కొన్నారు.

కోశాధికారిగా ఎంపికైన చిరంజీవి (ఫైల్‌ఫోటో)

03ATP11_03ATP11.qxd 11-06-2025 PM 10:59 Page 1



## గోదావరి భనకచర్ల ఎత్తిపోతల పథకం కమీషన్లకు తప్ప రైతుల ప్రయోజనాల కోసం కాదు

**- 40 వేల కోట్లు ఖర్చు పెడితే రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయ్యి ప్రతి ఎకరాకు మీరు అందించొచ్చు**
**- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరయ్య తదితరులు

**అనంతపురం జూన్ 11 ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ ఏకకాలంలో 20వేల రూపాయలు ఇచ్చి ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఎరువులు అందించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశాడు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎవరి ప్రయోజనాల కోసం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తీసుకొచ్చారు ప్రభుత్వం చెప్పాలి రూ.82 వేల కోట్లు ఖర్చుపెట్టి దాంట్లో వచ్చే కమిషన్ల కోసం తప్ప రైతు ప్రయోజనాలకు కాదు.కేవలం 40 వేల కోట్లు ఖర్చుపెడితే రాయలసీమ జిల్లాలో ఉన్న హంద్రీనీవా గాలేరు నగరి వెలుగొండ పూర్తీ అయ్యి ప్రతి ఎకరాకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ వీటిని నిర్లక్ష్యం చేస్తూ రాయలసీమకు నీరు అందిస్తామని తప్పుడు ప్రచారంతో గోదావరి భనకచర్ల ప్రాజెక్టుని ప్రభుత్వ ప్రైవేటు పార్టనర్షిప్ తో ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి అత్యోత్సాహం చూపిస్తున్నారు. దీని వెనుక సన్రైజ్ కొడుకు ప్రయోజనం కోసమా లేదా వారి ఇచ్చే కమిషన్ల కోసమో అర్థం కావడం లేదని మండిపడ్డారు.పాలకులు అధికారంలోకి రావడం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాలు చేయడం అధికారం చేజెక్కించుకున్న తర్వాత మళ్లీ వాటిని గాలికి వదిలేయడం పరిపాటిగా జరుగుతుందన్నారు.హంద్రీనీవా ప్రాజెక్టు అనంతపురం జిల్లాకు గుండెకాయ లాంటిది, ఆరు లక్షల ఎకరాలకు సాగునీటి అందించి లక్షలాది ఎకరాలకు తాగునీరూ అందించి ఇంత గొప్ప ప్రాజెక్టు ఇంతవరకు పూర్తిగా కాకుండా ఉందంటే ఇది పాలకుల అవలంబిస్తున్నటువంటి నిర్లక్ష్యం. హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్ వేయడానికి రూ.1000 కోట్లు టెండర్ పిలుస్తుంది. మీరు టెండర్లను పిలిచి కాలువలకు లైనింగ్ లు వేయడం వల్ల రైతాంగాన్ని ఏ విధంగా కాపాడుతారని ప్రశ్నించారు.35 వేల కోట్లు రాయలసీమ జిల్లాలో ఖర్చుపెడితే కొన్ని పెద్ద పెద్ద ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉన్నది.180 టీఎంసీల నీరు నిలువ చేయడానికి ప్రాజెక్టులు అందించే అవకాశం ఉంటుంది.దశాబ్దా కాలం నుంచి పక్కన పెట్టారన్నారు. రైతన్న ప్రయోజనాలు రాయలసీమ వెనుకబాటుతనం ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. నిజంగా రైతంగా ప్రయోజనాలు ఉంటే గోదావరి పెన్నా అనుసంధానంగా గతంలో ఉన్న డిపిఆర్ ని ఎందుకు తొక్కి పాడేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తక్షణమే అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు అంబానీ అదానిలకు 16 లక్షల 50 వేల కోట్ల రూపాయలు వాళ్ళ అప్పులను రద్దు చేశారు కానీ దేశానికే అన్నం పెట్టేటువంటి రైతులకు 90 సబ్సిడీతో విత్తనాలు ఇవ్వమని అడిగితే ఈ ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా ఇవ్వకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. దాదాపు దేశంలో 80 పైగా భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నటువంటి వారు ఉన్నారని తెలిపారు. గవర్నమెంట్ ఇచ్చేటువంటి రైతులు వారికి ఇవ్వాలని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అడిగితే ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్రమైనటువంటి ఆవేదనతో బాధతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఒకవైపు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నాసిక మైనటువంటి ఇత్తనాలు వాడుతున్నారు. దానివల్ల పంట చేతికందక అక్కడే చెడిపోవడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కరించకపోతే రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి నాయకులు వెంకటరాముడు సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు గుర్తింపు కార్డులు



ఫీల్డ్ అసిస్టెట్లతో ఎంపిడిఓ భాస్కర్

**శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఉమహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు బుధవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ భాస్కర్ వారికి గుర్తింపు కార్డులను, సిమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ఉపాధిహామీ పథకాన్ని జిల్లాలోనే మంచి పేరు తీసుకుని రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపిఓ దామోదర్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి నీటిమునిగి మృతిచెందిన యువకుడు

**కూడేరు, జూన్ 11 ప్రభాతవార్త**



మృతి చెందిన భరత్

కూడేరు పరిధిలోని కొర్రకోడు పీఏబీఆర్ డ్యామ్ లో నీటిమునిగి బుధవారం భరత్ అనే యువకుడు మృతి చెందాడు అనంతపురం నగరానికి చెందిన ఈ యువకుడు తన నలుగురు స్నేహితులతో కలిసి సరదాగా కొర్రకోడు డ్యాం చూడడానికి వచ్చాడని సమాచారం. స్నేహితులతో పాటు నీటిలోకి దిగడంతో ఈత రాక నీళ్లలో మునిగి ఊపిరి ఆడక చనిపోయినట్లు కూడేరు పోలీస్ స్టేషన్ సిఐ రాజు విలేకరులకు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అయిన తెలియజేశారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## పండ్లతోటలకు అవకాశం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్న ఎస్సీ/ఎస్టీ, చిన్న/సన్నకారు రైతులు (ఐదు ఎకరాలలోపు) 2025-26 సంవత్సరాలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద వర్షాధారిత పండ్లతోటల పెంపకంలో భాగంగా 16 రకాల పండ్లతోటలు, 2 రకాల పూల తోటలు, మునగ పంటలను రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాలో విస్తృతంగా చేపటే ఒదుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్/డిపిసి జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వర్షాధార పండ్లతోటల పెంపకం (వ్యక్తిగత రైతు పొలములు)లో మామిడి, చీని, నిమ్మ, జామ, తైవాన్‌జామన, సపోట, కొబ్బంది, అల్లనేరేడు, చింత, సీతాఫలం, దానిమ్మ, అంజూర, యాపిల్‌బెర్, అవకాడో, పనస, డ్రాగన్ ఫ్రూట్, గులాబి, మల్లె, మునగ తదితర ఉద్యాన పంటలకు నిర్వహణ ఖర్చులు, పంటను బట్టి 100 శాతం ఉచితంగా 2-3 సంవత్సరాల వరకు చెల్లించబడునని తెలిపారు.

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా హోదా మార్పు పై అభినందన



డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లను అభినందిస్తున్న డిఎం అండ్ హెచ్ ఓ

**అనంతపురం వైద్యం జూన్ 11 ప్రభాతవార్త**

అనంతపురం వైద్య ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం పాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బందికి నూతన వ్యాధులు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ల క్యాడర్ ఉద్యోగులను డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పేరు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ జారీ చేసిందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్యుకేటర్స్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ భ్రమరాంబ దేవిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రంలో కార్యదర్శి యు. వెంకటరమణ, కోశాధికారి ఎన్. వేణుగోపాల్, మహమ్మద్ షఫీ, సహాయ అధ్యక్షులు మహాపర్వీన్, కే. లక్ష్మి నారాయణ, జె. సత్యనారాయణ, విజయభాస్కర్, సి.వెంకటేష్, విజయ భారతి పాల్గొన్నారు.

## అనంతపురంలో జర్నలిస్టులు ఆందోళన

**- ఎపిడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం**
**- అక్రిడేషన్లు, ఆరోగ్య భీమా, ఉచిత విద్య, పెన్షన్ వంటి డిమాండ్లు పరిష్కరించాలి**



రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జూన్ 11 ప్రభాతవార్త**

జిల్లాలో పని చేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు 3 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపియుడబ్ల్యూజేఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై బుధవారం నాయకులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అన్ని పత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన జర్నలిస్టులు "డిమాండ్స్ డే లో భాగంగా జర్నలిస్టులు డిఆర్‌ఓకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. ఈ సందజర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల జర్నలిస్టులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు ప్రతి పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారిస్తామని హామీలు ఇవ్వడం తప్ప ఎక్కడా నెరవేర్చింది లేదన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు కూడా కూటమి జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అందుకే ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డేను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఏడాది కాలంగా అక్రిడిటేషన్ లు కూడా మంజూరు చేయలేదన్నారు. అక్రిడిటేషన్లతో పాటు సంస్థల నుంచి గుర్తింపు కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య బీమా వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఎపిడబ్ల్యూజేఫ్ దశల వారిగా ఉద్యమాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జయప్రకాష్, నాగభూషణ్, వేణుగోపాల్, నాయుడు, శ్రీరాములు, సూర్య, రామాంజనేయులు, శ్రీనివాసులు, జగదీశ్, కేశవ, రవీంద్ర, ఉపేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడి విత్తన వేరుశనక్కాయల పంపిణీ

**-టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి**



వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామ పంచాయితీ ప్రజలకు బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు సబ్సిడి విత్తన కాయలు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ, కల్లుమడి సర్పంచు పక్కీరమ్మ, ఎంపిటిసి నల్లప్ప, టిడిపి నాయకులు చిట్టి, వెంకటరమణ, ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, బాల్‌రెడ్డి, మల్లికార్జున, వి.శ్రీనివాస్, గణేష్, గోవర్ధన్‌రెడ్డి, డీలర్ కంబగిరి, గవ్వల మల్లికార్జున, శేఖర్‌లు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లీలావతి, నాగరాజు, రైతు సేవా కేంద్రం నవీన్, ఓబిరెడ్డి, విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## పట్టణ వాసులకు చేరువలో రిలయన్స్ ట్రెండ్స్

**- నూతన స్టోర్ ప్రారంభం ఆకర్షణీయమైన ప్రారంభోత్సవ ఆఫర్**

**అనంతపురం కల్చరల్, జూన్ 11 ప్రభాతవార్త**




భారత దేశంలో అతి పెద్ద, వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్, యాక్సరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ రుద్రంపేట, అనంతపురం జిల్లాలోని ప్రాంతంలో తమ రెండవ నూతన స్టోర్‌ని ప్రారంభించింది. ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ అనంతపురం ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో, తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్‌లు ఉన్నాయి.

## 13న ద్విచక్ర వాహనాలకు వేలం

**తాడిపత్రిటౌన్, జూన్ 11 ప్రభాతవార్త**

తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న వివిధ రకాల 15 పాతబడిన ద్విచక్ర వాహనాలకు ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయము 11.30 గంటలకు తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నిర్దేశించిన 3 వేల రూపాయల రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు. వేలం పాటలో వాహనాలను దక్కించుకున్న వారు వేలం పాటలో పాడిన వాహన ధరతో పాటు జిఎస్‌టి మొత్తాన్ని అదే రోజు సాయంత్రం 5 గంటలలోపు చెల్లించాలని సిఐ తెలిపారు.

తప్పుడు సర్టిఫికెట్స్ ద్వారా

## బదిలీల్లో లబ్ధి పొందుతున్న వారిని శిక్షించాలి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త**



మంత్రికి బొకే అందజేస్తున్న ఆపస్ నేతలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ని బుధవారం ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలిసి ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలలో ప్రిఫరెన్షియల్ క్యాటగిరీలో తప్పుడు సర్టిఫికెట్స్ పెట్టి నిజమైన బాధిత ఉపాధ్యాయులకు ఆన్యాయం జరుగుతున్నది.... కావున ఇలాంటివి పునరావృతం కాకుండా సమగ్ర విచారణ జరిపి సంబంధిత బాధ్యులను కఠినంగా శిక్షించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో తెలుగు మీడియం కూడా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రాతినిథ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి,( శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శులు రమేష్, చిక్కిరప్ప, సిపిఎస్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు వసతి గృహం సౌకర్యం కల్పించండి

**శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న లోలూరు కుళ్లాయప్ప

నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న కెజిబివి టైఫ్-4 బాలికల వసతి గృహంలో 6, 7, 8 తరగతి బాలికలకు కూడా వసతి గృహం సౌకర్యం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుళ్లాయప్ప బుధవారం బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడు గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోలూరు కుళ్లాయప్ప మాట్లాడుతూ.. కెజిబివి టైఫ్-4 బాలికల వసతి గృహంలో కేవలం 9, 10, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినిలకు మాత్రమే వసతి సౌకర్యం కల్పిస్తున్నారని మొదట 6, 7, 8 తరగతి బాలికలు కూడా హాస్టల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపి, ఇప్పుడు ఆ అవకాశం లేదంటున్నారన్నారు. కావున ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రత్యేక చొవ తీసుకుని, 6, 7, 8 తరగతుల బాలికలకు కూడా వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి త్వరగా ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌కె.తిరుపాల్, రాచేపల్లి పాండు, రామాంజినేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తన్మయి కుటుంబానికి అండగా ఉంటామని జగనన్న చెప్పారు

**- మహిళలకు రక్షణ కల్పించలేని హోం మంత్రి పదవి అనితకు ఎందుకు : వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి**



తన్మయి కుటుంబీకులను పరామర్శిస్తున్న వైసిపి మహిళా విభాగం నాయకురాళ్లు

**అనంతపురం సిటీ, జూన్ 11 ప్రభాతవార్త**

నగరంలో హత్యకు గురైన గిరిజన విద్యార్థిని తన్విత కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందని పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పమన్నారని, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పేర్కొన్నారు. ఇటీవల హత్యకు గురైన తన్విత కుటుంబాన్ని వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళా విభాగం నాయకురాళ్లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను మృతురాలి తల్లిదండ్రుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం మాజీ సీఎం వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాను విజయవాడలో కలిసి తన్విత హత్య గురించి వివరించామన్నారు. తప్పకుండా తన్విత కుటుంబానికి తప్పకుండా అండగా వైసిపి ఉంటుందని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని చెప్పమన్నారని ఆమె పేర్కొన్నారు. వైసిపి హయాంలో మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగానే దిశ చట్టం, దిశ పోలీసుస్టేషన్లను తీసుకొచ్చారన్నారు. కూటమి పాలనలో దిశ చట్టాన్ని, దిశ పోలీస్‌స్టేషన్లను నిర్వీర్యం చేయడం వల్లే తన్విత ప్రాణాలను దక్కించుకోలేకపోయిందన్నారు. రాష్ట్రంలో హోం మంత్రిగా దళిత మహిళ అయిన అనిత ఉన్నప్పటికీ దళిత గిరిజన మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారని విమర్శించారు. మ హిళలకు రక్షణ కల్పించలేని హోం మంత్రి పదవి ఆమెకు ఎందుకని ఆమె ప్రశ్నించారు. తన్విత కుటుంబానికి న్యాయం చేయాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా తన్విత కేసును విచారించి, నింధితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవి, నగరాధ్యక్షురాలు చంద్రలేఖ, మహిళా విభాగం నాయకురాలు భారతి, శోభారాణి, అంజలి, శోభ, అనురాధ, సుగుణ, జయమ్మ, మహేశ్వరి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సమస్యలను పరిష్కరిస్తాం



ఆహుడా చైర్మన్ ను కలిసిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్

**అనంతపురం వైద్యం జూన్ 11 ప్రభాతవార్త**

అహుడ అనుబంధంగా పనిచేస్తున్న లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టి సి వరుణ్ అన్నారు. బుధవారం స్థానిక అహుడ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఎల్టిపి లు చైర్మన్ వరుణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ దృష్టికి ఎల్ టి పి లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీసుకొచ్చారు. వారి సమస్యలన్నిటిని విన్న చైర్మన్ సాధ్య సాధ్యాలపై చర్చించి వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనధికార లేఔట్ల విషయంలో ఎల్టిపీలు తమ సంపూర్ణ సహకారం అందించి అహుడ ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించాలన్నారు. అహుడా అనుమతి పొందడం ద్వారా అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన హక్కుదారులకు కూడా మెరుగైన వసతులు లభిస్తాయన్నారు. అదేవిధంగా అహుడ చేపట్టబోతున్న టవర్స్, టాయిలెట్స్ నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ తదితర అభివృద్ధి పనుల గురించి కూడా చర్చించి, ఎల్ టి పి లు తమ దృష్టికి వచ్చిన సమస్యల గురించి ఎప్పటికప్పుడు అహుడ కార్యాలయ అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి స్వాగతం పలికిన అధికారులు



ఎమ్మెల్యే దగ్గుపాటికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకుతున్న గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా.

**అనంతపురం రూరల్, జూన్ 11 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ పరిధి సవేరా హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించాలి

**అనంతపురం వైద్యం జూన్ 11 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే దగ్గుబాటిని కలిసిన బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు

నగరంలోని బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యన్. వెంకట రామరాజు అనంతపురం అర్బన్ శాసన సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌ను కోరారు. అనంతపూర్‌లో బ్రాహ్మణ భవనం నిర్మిచాలని అలాగే బ్రాహ్మణ స్మశాన వాటికలో వసతులు కల్పిచాలని కోరారు. బ్రాహ్మణులకు ప్రత్యేకంగా గృహాలు నిర్మిచాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం బ్రాహ్మణ సాధికారిక సభ్యులు యన్. నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు సరుకులు పంపిణీ



కార్మికులకు సరుకులు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

**బుక్కరాయసముద్రం జూన్ 11 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయితీ గ్రామంలో పంచాయితీ కార్మికులుగా పనిచేస్తున్న ఇటీవల మరణించిన పవన్‌కుమార్,పక్షపాతంతో ఉన్న నల్లప్ప,అపెండిక్స్ ఆపరేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఎర్నాగయ్య, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తాడిపత్రి సూరమ్మ, చింతమాణి వెంకటలక్ష్మి లకు ఒక్కొక్కరికి 100 కేజీల బియ్యం,2500 విలువచేసే అంగడి సరుకులు, కూరగాయలు,ఆకుకూరలు ఖర్చులకోసం 1000 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పార్వతి,కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప,పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతుసంఘం నాయకులు కుళ్ళాయప్ప,సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, పంచాయితీ యూనియన్ నాయకులు ఎర్రకొండప్ప, సుదాకర్, సుబ్రహ్మణ్యం, నాగరాజు, బాలప్ప,బాలప్ప,నాగేంద్ర,వెంకటమ్మ, లక్ష్మిదేవి,పవిత్ర పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమిలో పాల్గొన్న భాజపా నాయకులు



ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**కూడేరు, జూన్ 11 ప్రభాతవార్త**

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడుగ్రామం నందు బుధవారం జరిగిన ఏరువాక పౌర్ణమి పండగ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి పాల్గొనడం జరుగుతున్నదని, కూడేరు మండలము నందు బిజెపి ముఖ్య నాయకులు ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ఇప్పేరు నాగరాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నారాయణపురం రామాంజనేయులు,కొర్రకోడు రామాంజనేయులు,బి గోపాల్, ఎం శ్రీనివాసులు,చిన్న నాగేంద్ర,నారాయణపురం గోపాల్,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కూడేరు, జూన్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రం సమీపంలోని చోళ సముద్రం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం నందు, మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డేరమాదేవి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన కాయలను బుధవారం రైతులకు పంపిణీ చేపట్టారు,ప్రభుత్వం రైతులకు సరైన కార్తీసమయంలోపంపిణి చేయడం హర్షించదగ్గ విషయమని ఆమె అన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ప్రియతమ ముఖ్యమంత్రిసీఎం చంద్రబాబు కు మంత్రి పయ్యావుల కేశవ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలుతెలియజేశారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే రాజు, జెన్నేతిప్పయ్య,ముత్యాలప్ప, పాండు, బోయ విష్ణు, చంద్రబాబు నాయుడు రైతులు పాల్గొన్నారు.

## మలేరియా దోమలనివారణ కోసం పిచికారి

**కూడేరు, జూన్ 11 ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు కేజీబీవీ రెసిడెన్సియల్ స్కూల్, గర్నమెంట్ యస్‌సి బాయ్స్ హాస్టల్, బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో మలేరియా దోమల మందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారి ఆదేశాలు మేరకు బుధవారం మాలతీయన్ పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్, మద్దయ్య, సూపర్వైజర్స్ నూరబాషా, శ్రీధరమూర్తి, రవీంద్ర హెల్త్ అసిస్టెంట్స్ శివప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 11-06-2025 PM 10:44 Page 1



# అభివృద్ధి వైపుకు అడుగులేస్తున్నాం..

## పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.



రుద్రంపేటలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



సవేరా హాస్పిటల్స్ సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

**అనంతపురం రూరల్, జూన్ 11 ప్రభాతవార్త :**

అనంత అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపుకు తీసుకు వెళుతున్నామని అందులో భాగంగానే సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువ లతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అనంత రూరల్ మండలం రుద్రంపేటగ్రామ పంచాయతీలోని సవేరా హాస్పటల్ సమీపంలో రూ. 50 లక్షలతో, అదేవిధంగా అనంత రూరల్ గ్రామ పంచాయతీలోని భైరవ నగర్‌లో రూ. 50 లక్షలతో ఏర్పాటుచేసిన సిసి రోడ్లను ఆయన అధికారులతోనూ, టిడిపి నాయకు లు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆయన కు అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2కోట్ల రూపాయ లతో పనులను ప్రారంభించిన అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కోటిరూపాయల నిధులతో 80ఫీట్ రోడ్డులో అయ్యప్పసామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణము, 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రుద్రంపేట పంచాయతీ పరిధిలో సవేరా ఆసుపత్రి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం చేశామని అదే విదంగా అనంత రూరల్ గ్రామ పంచాయతీ లోని భైరవనగర్ ఎక్స్ టెన్షన్ లో 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణంగత ఐదేళ్లలో ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయకుండా బటన్ నొక్కి సంక్షేమ అందిస్తున్నామని ప్రజలను మభ్యపెట్టారన్నారు. ఈ ఏడాది కాలంలోనే 36వేల కిలోమీటర్ల రోడ్లు వేశారని అనంతపురంలో ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు అందించే కార్యక్రమాన్ని మొదలుపెట్టామని అందులో భాగంగా నే 16ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ పూర్తయిందని వాటిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మున్సిపల్ నిధులతో 50 కోట్లతో రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారని వాటిని పూర్తిగా మార్చి వేస్తున్నామని అదే విదంగా సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని అయన తెలిపారు. ఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా, రూరల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రావు, పంచాయతీరాజ్ శాఖ జేఈ, ఏఈ, ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధికల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మెగాజాబ్ మేళాకు విశేషస్పందన ఎమ్మెల్యే శ్రావణీశ్రీ




సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ



ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

**బుక్కరాయసముద్రం జూన్ 11 ప్రభాతవార్త**

యువతకు ఉపాధికల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. బుదవారం నియోజకవర్గం పరిదిలోని కొర్రపాడు బాలికల గురుకులపాఠశాలలో నిరుద్యోగు లకు ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అధికారులతో కలసి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంబించడానికి ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆతరువాత మొక్కలునాటారు. అనంతరం నిరుద్యోగు లను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ మాట్లడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారాలోకేష్ కృషితో రాష్ట్రానికి వివిధ రకాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుండం చాలాసంతోషమన్నారు. యువతకు ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి సంస్థద్వారా దాదాపు 80వేలవరకు ఉద్యోగాలు పొందారు. రానున్న రోజుల్లో ఇంకా వేల సంఖ్యలో ఉద్యోగాలు యువతకు లబిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వంలో 20లక్షల ఉద్యోగాలు యువత పొందేటట్లు చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ కృషిచేస్తుండటం నిరుద్యోగులకు శుభవార్త అన్నారు. రాళ్ళురప్పలతో నిండి ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఈ రోజు సైబరాబాద్‌గా తీర్చిదిద్దన ఘనత చంద్రబాబునాయుడు కి దక్కుతుందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యాలాంటి పథకాల ద్వారా ఎంతోమంది పేదవిద్యార్థులకు వారి జీవితాల్లో అత్యున్నత స్థాయికి ఎదగడానికి దోహాలు పడిన ఘనతకూడ మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. అనంతరం వివిధ రకాల కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్‌మేళాను స్వయంగా వెళ్లి పరిశీలించారు. కొందరికి ఉపాధి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిఎస్‌డిఓ ప్రతాఫ్‌రెడ్డి, టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, మండల కన్వీనర్ అశోకుమార్, మాజీ జడ్పిటీసి ఆలం వెంకట్ నర్సా నాయుడు, ఎంపీపీ సునీత, పసుపుల శ్రీరామిరెడ్డి, ఓబులపతి, నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు కూటమి పార్టీ నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## - పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



నూతన ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, జూన్ 11 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. 35వ వార్డు పోర్టల్ లైన్ దర్గా వద్ద, 26వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ బోరుగుల బట్టి, 3వ వార్డు గుత్తి రోడ్డు ప్రాంతం, 4వ వార్డు చాక్లెట్ ఫ్యాక్టరీ ఎదురుగా 40 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే పట్టణంలో చెత్త సేకరణ కోసం 23 లక్షలతో మంజూరైన రెండు నూతన ట్రాక్టర్లను చైర్‌పర్సన్ ఎన్.భవాని, కమీషనర్ నయీమ్‌అహ్మద్‌తో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని గుండాల తండా గ్రామంలో 1.50 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దోసలుడికి గ్రామంలో 9.20 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఆర్డీఓ శ్రీనివాస్, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ అంజి, చిప్పగిరి ప్రతాప్, యుగంధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న అనంతపురం నగరంలో మెగా జాబ్‌మేళా

- 50కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 11 ప్రభాతవార్త**

అనంతపురం నియోజకవర్గం లోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 13వ తేదీ ఆర్ట్స్ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో మొత్తం 50కిపైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఉదయం 9.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జాబ్‌మేళా వుంటుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పిజి చదివిన వారి కోసం ఈ జాబ్‌మేళా నిర్వహిస్తు న్నామన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరాబాద్, బెంగళూరుతో పాటు పలు ప్రాంతాల్లో వున్న కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి యువకులు సంబంధిత వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వుంటుందన్నారు. ఇందులో వారి ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9010039901, 8341366022, 9490682810 కు సంప్రదించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# తలారి రంగయ్య పాదయాత్రకు మద్దతు వెల్లువ

సేవ్ ఆర్డీటీ నినాదంతో 8వ రోజు 100 కిలోమీటర్లకు చేరుకున్న పాదయాత్ర

పాదయాత్రలో ఆర్డిటి సేవలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తున్న తలారి రంగయ్య

ఆర్డిటీ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ జాప్యంపై అధికారపార్టీ నేతలు సమాధానం చెప్పాలి

ప్రభుత్వాలు స్పందించే వరకు పాదయాత్ర కొనసాగిస్తాం మీడియాతో తలారి రంగయ్య, ఉమా మహేశ్వరనాయుడు



పాదయాత్ర చేస్తున్న తలారి రంగయ్య, ఉమా మహేశ్వర నాయుడు తదితరులు



చెట్లు నాటుతున్న వైసీపీ నేతలు

**కంబదూరు , జూన్ 11, ప్రభాతవార్త**

ఆర్డిటీ పరిరక్షణ కోసం కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపడుతున్న పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. కంబదూరు మండల పరిధిలోని ఓబుగానుపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం పాదయాత్ర కొనసాగింది. 8వ రోజు పాదయాత్ర 100 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా సర్పంచ్ సంధ్య హరినాథ్ ఆధ్వర్యంలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మ రథం పడుతూ ఘన స్వాగతం పలికారు. అంతకుమునుపు కుందుర్పి మండలం ఎనుములదొడ్డి, రుద్రంపల్లి మీదుగా సాగిన పాదయాత్రకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ మంత్రి వైసిపీ నేత సాకే శైలజనాథ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మా , రమేష్ గౌడ్, మహిళా సంఘాలు సంఘీభావం తెలిపారు. పలుచోట్ల చెట్లు నాటుతూ సేవ్ ఆర్డీటీ, సేవ్ అనంత అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టారు . అనంత కరువు జిల్లాలో ఆర్డిటీ సంస్థ అందించిన సేవలను ప్రజలకు వివరిస్తూ తలారి రంగయ్య పాదయాత్రలో ముందుకెళ్తున్నారు. తిమ్మాపురంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం తలారి రంగయ్య, ఉమా మహేశ్వర నాయుడు , తిప్పేస్వామి మాట్లాడుతూ పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డిటీ సంస్థ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వారు ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటీ సేవలకు ఇబ్బందులు కలిగించడం వలన విద్యా ,వైద్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయే ప్రమాదం ఉందని దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డిటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ విషయంలో జరుగుతున్న జాప్యంపై ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు . ఎఫ్ సి ఆర్ ఎ ను తక్షణమే రెన్యువల్ చేసి ఆర్డిటి సేవలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. రెన్యువల్ చేయలేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ అనుబంధ విభాగం నాయకులు, సిపిఐ, సిపిఎం వామపక్షాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓతో ఎలా మాట్లాడాలో నేర్చుకో..?

## పిడి నరసింహారెడ్డి పై డిఈఓ ఆగ్రహం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త**

నగర శివారు ఆర్డిటి ఆడిటోరియంలో ఎస్జిటి టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. తాజాగా ముగ్గురు పీఈటీలు, ఒక ఎస్జిటి టీచర్ కు పీడీలుగా పదోన్నతులు ఇచ్చారు. ఆ నలుగురు పోస్టులను ఖాళీలుగా చూపించాలని ఓ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కానీ ఆ ఖాళీలను చూపించలేదు. ఆ పదోన్నతి పోస్టులను ఖాళీలుగా చూపించారు. వాటినిచూపించి, వీటినితొలగించాలని కోరారు. తొలగించివాటిని చూపించా లని కోరారు. ఇందుకు డిఇఓ కూడా సానుకూలంగా స్పందించి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం పై బుధవారం సాయంత్రం నార్పల మండలం పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి నరసింహారెడ్డి డిఇఓ దగ్గరకు వచ్చి దురుసుగా ప్రవర్తించారు. ఆనాలుగు పోస్టులువిషయంలో కొందరి మాటలు విని లాలూచపడ్డారని, ఆఫీస్ అంతా ఫ్రాడ్ చేస్తున్నారని దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ఇందుకు డిఇఓ స్పందించి డిఇఓ తో ఎలా మాట్లాడాలో నేర్చుకోవాలని, మా ఆఫీస్ అంతా ఫ్రాడ్‌అంటావా?, ఏక్కడ ఫ్రాడ్‌జరిగిందో నిరూపించాలన్నారు. ఏదైనా మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడు అంతేకానీ. ఏది పడితే అది మాట్లాడొద్దు అంటూ హితవు పలికారు.

# బసంపల్లిలో ఏరువాక ప్రారంభం

## విస్తారంగా వర్షాలు కురిసి.. పంటలు బాగా పండాలని ఆకాంక్షించిన, ఎమ్మెల్యే పరిటాలసునీత



ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మే, 11 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి మండల, పరిది లోని బసంపల్లి గ్రామంలో ఏరు వాక కార్యక్ర మాన్ని, ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు, బుధవారం, గ్రామంలో ఏరువాక కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. రైతు చెంద్రాయుడు పొలంలో రైతులు, అధికారులతో కలిసి ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే, మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలపారు. ఎర్రటి బంగారం లాంటి నేలల్లో రైతుల మధ్య ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిసి, రైతన్నల భూముల్లో సిరుల పంట పండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం వేరుసెనగ, కంది వంటి విత్తనాన్ని సబ్సిడీపై అందిస్తోందని.. దీనిని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్, ముత్యాల రెడ్డి, దండు ఓబులేసు, బసంపల్లి టిడిపి సీనియర్ నాయకులు, బయన్న, గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షలో భాగమే జర్నలిస్టు అరెస్టు

- చర్చా వేదికలో ఎవరో వివాదస్పద వ్యాఖ్యలు చేస్తే ఆయనకు ఆపాదించారు
- రాష్ట్రంలో మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం అమానుషం
- రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త**

రాజకీయ కక్షలో భాగమే సీనియర్ జర్నలిస్టు అరెస్టు అని రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సదరు ఛానల్ వేదికగా లైవ్ షో అనే చర్చా కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తున్నారని ఆయనపై రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు చేయించారని ఇది దారుణమని తీవ్రంగా ఖండించారు. చర్చా కార్య క్రమంలో రాజకీయ విశ్లేషకుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే జర్నలిస్టును అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మీడియి చర్చా కార్యక్రమంలో సదరు వ్యక్తి చేసిన వ్యాఖ్యలను ఆ ఛానల్ యజమాన్యం, వైఎస్సార్‌సీపీ ఖండించడమే కాకుండా తీవ్ర అభ్యంతరం తెలిపిందని గుర్తు చేశారు. కానీ చంద్రబాబు రాజకీయ లబ్ది కోసం ఈ ఘటనను వాడుకొంటున్నారని మండిపడ్డారు. కూటమి సర్కార్ సదరు మీడియాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అందుకనే సదరు మీడియా కార్యాలయాలపై దాడులు చేస్తూ ఆస్తులను ధ్వంసం చేస్తూ విధ్వంస కాండకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పత్రికా స్వేచ్ఛ లేదా, మీడియా గొంతు నొక్కడమే చంద్రబాబు లక్ష్యమని నిలదీశారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు జర్నలిస్టు విషయంలో ఆగమేఘాలపై స్పందించడం కుట్రలో భాగమేనన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నారని భవిష్యత్తులో కూటమి నాయకులకు, అధినేతకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు.

# వర్షాన్ని ఆస్వాదించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- విజయవాడ ప్రయాణంలో భాగంగా అనంతపురం రైల్వేస్టేషన్‌కు వచ్చిన పరిటాల సునీత
- వర్షం రావడంతో ఆమె గొడుగు పట్టుకుని ప్లాట్ ఫామ్ మీద నడుస్తూ వెళ్లిన సునీత



వర్షంలో గొడుకు చేతపట్టుకుని వెళ్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో**

నిత్యం రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీబిజీగా కనిపించే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం వర్షాన్ని ఆస్వాదిస్తూ కాసేపు సరదాగా గడిపారు. విజయవాడలో రేపు జరగనున్న ఏడాది పాలనకు సంబంధించిన వేడుకల్లో పాల్గొనేందుకు బయలు దేరారు. అనంతపురం రైల్వే స్టేషన్ కు రాగానే వర్షం పలుకరించింది. చల్లటి సాయంత్రం వేళ వర్షం కురుస్తుండటంతో వెంటనే కారు దిగి... గొడుగు పట్టుకుని ప్లాట్ ఫామ్‌పై నడుస్తూ ఆ వాతావరణం ఆస్వాదించారు. రైలు కదిలే వరకు ఆమె ప్లాట్ ఫామ్ మీద వర్షాన్ని చూస్తూ ఎంతో సంతోషంగా కనిపించారు. సహజంగా ఎప్పుడు ఇలా వర్షాన్ని ఆస్వాదించే అవకాశం రాదని... వేసవికాలం తర్వాత తొలకరి పలుకరిస్తున్న నేపథ్యంలో అనుకోకుండా ఇలా వర్షం రావడం... ఆ వర్షంలో గడపటం చాలా ఆహ్లాదాన్నిచ్చిందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# బళ్లారి ఎంపీ తుకారాం, ఎమ్మెల్యేల ఇళ్లపై ఈ.డి. సోదాలు





బళ్లారి ఎంపీ తుకారాం నివాసం..... కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ నివాసం

**బళ్లారి, జూన్11, ప్రభాతవార్త;**

వాల్మీకి అభివృద్ధి సంస్థలో కోట్లాది రూపాయల నిధులను అక్రమంగా వివిధ ఖాతాలకు బదిలీ చేసిన కేసుకు సంబంధించి రాష్ట్రంలో మొత్తం 8 చోట్ల ఏకకాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈ.డి.) అధికారులు దాడి జరిపారు. కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేల ఇళ్లపై ఈ.డి. అధికారుల బృందం సోదాలు చేసి పరిశీలన జరిపింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంలో వాల్మీకి అభివృద్ధి సంస్థకు చెందిన రూ.21 కోట్ల నిధులను ఖర్చు పెట్టారన్న ఆరోపణపై ఈడీ అధికారులు సోదాలు జరిపినట్లు సమాచారం. బళ్లారిలో ఐదు చోట్ల, బెంగళూరులో మూడుచోట్ల ఈ.డి. దాడి నిర్వహించింది. బళ్లారి ఎంపీ ఇ.తుకారాం, కంప్లీ క్షేత్రం ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్, బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర, కూడ్లిగి ఎమ్మెల్యే డా.ఎన్.టి.శ్రీనివాస్ నివాసాలపై దాడి జరిపి వివిధ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని పరిశీలన జరిపారు. సండూరులో ఉన్న ఎంపీ ఇ.తుకారాం నివాసంపై ఈ.డి.కి చెందిన పది మంది అధికారుల బృందం బుధవారంనాడు ఆకస్మిక దాడి జరిగింది. ఎంపీ ఇంటి నుంచి 2 కి.మీ. వరకు రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు పెట్టి మరీ ఈ.డి. అధికారులు సోదాలు జరిపారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంలో వాల్మీకి అభివృద్ధి సంస్థకు చెందిన నిధులను ఖర్చు పెట్టిన విషయమై ఈ.డి. అధికారులు ఎంపీ తుకారాంను విచారణ చేసినట్లు సమాచారం. అధికారుల ప్రశ్నలకు ఎంపీ తుకారాం తడబడినట్లు తెలిసింది. అలాగే రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర పి.ఎ. వద్ద లభించిన డైరీ ఆధారంగా తుకారాంను ఈ.డి. అధికారులు ప్రశ్నించినట్లు, తనకేమి తెలియదని తుకారాం చెప్పినట్లు తెలిసింది. కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ నివాసం, కార్యాలయంలో కూడా పది మందికి పైగా ఈ.డి. అధికారులచే సోదాలుజరిగినట్లు, కంప్లీ క్షేత్రంలో ఏ మేరకు వాల్మీకి కార్పొరేషన్ నిధులు ఖర్చు పెట్టిన విషయమై అధికారులు సమాచారం సేకరించినట్లు, అదేవిధంగా బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, కూడ్లిగి ఎమ్మెల్యే డా.శ్రీనివాస్ ఇళ్లపై కూడా పరిశీలన చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయ్యి బెయిల్‌పై వచ్చిన బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర నివాసంపై కూడా మరోసారి ఈ.డి. రైడింగ్ జరిగింది. బి.నాగేంద్రకు చెందిన బెంగళూరులోని ఎమ్మెల్యేల క్వార్టర్స్‌లోని రూం నంబర్ 360పై కూడా దాడి జరిపి పరిశీలించినట్లు తెలిసింది. పొద్దుపోయే వరకు ఈ.డి. అధికారులు ప్రజా ప్రతినిధుల ఇళ్ల నుంచి వెళ్లకపోవడం విశేషం. కాగా ఒకేరోజు 8 చోట్ల కాంగ్రెస్‌కు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లపై, గృహ కార్యాలయాలపై ఈ.డి. సోదాల ఘటన చర్చనీయాంశమైంది.